పన్నుల విషయంలో నిర్లక్ష్యం వద్దు : కమిషనర్

చిత్తూరుఅర్బన్ : నగరపాలక సంస్థకు ఆదాయం వచ్చే పన్నుల విషయంలో ఏ స్థాయిలోనూ నిర్లక్ష్యం ప్రదర్శించరాదని నగర కమిషనర్ అరుణ వార్డు కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో వార్డు అడ్మిన్ కార్యదర్శులు, ప్రణాళిక కార్యదర్శులు, రెవిన్యూ, ప్రణాళిక విభాగం అధికారులతో కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... నగరపాలక సంస్థకు ఆదాయం వచ్చే ఆస్తి పన్ను మదింపు విషయంలో అక్రమాలు జరిగితే సహించేది లేదన్నారు. అన్ని వార్డు పరిధిలో ప్రతి అసెస్మెంట్ సక్రమంగా ఉందో లేదో వెరిఫై చేయాలని, తక్కువ పన్నులు వేసి ఉన్నట్లయితే సత్వరం మార్పు చేయాలన్నారు. మూడు రోజుల్లో ఆస్తి పన్ను మదింపు ప్రక్రియ పూర్తి చేసి సమర్పించాలన్నారు.

జ్వరమొచ్చిందా...?

రక్తపరీక్షలు తప్పనిసరి

జ్వరానికే వేలకు వేలు ఖర్చు

ప్రైవేట్ ఆస్పత్రులు కిటకిట

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులతో చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. దీంతో జలుబు, తలనొప్పి, కండరాల నొప్పులతో జ్వరపీడితులు ఆస్పత్రులకు వస్తున్నారు. పట్టణాల్లోనూ, పల్లెల్లోనూ జ్వరాలతో ఆస్పత్రులతో చేరేవారి సంఖ్యపెరుగుతోంది. దీనికితోడు వారం రోజులుగా మద్రాస్ ఐ (కళ్లకలక) కేసులు పెరిగాయి. ప్రైవేట్ ఆస్పత్రులు జ్వరపీడితులతో కిటకిటలాడుతున్నాయి. జ్వరం అని చెబితే చాలు వెంటనే రక్తపరీక్ష రాసేస్తున్నారు డాక్టర్లు. వారు సూచించిన ల్యాబ్‌లోనే ఖచ్చితంగా రక్తపరీక్ష చేయించి రిపోర్టును తీసుకురావాలి. ల్యాబ్‌ల్లో బిల్లులు చూసి సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో రక్తపరీక్ష చేసే సిబ్బంది కొరత, రక్త నమూనాల ఫలితాలు ఆలస్యం కావడంతో రోగులు తంటాలు పడుతున్నారు. దీంతో ప్రయివేట్ రక్తనమూనా కేంద్రాలను ఆశ్రయించి వేలకు వేలు సమర్పించుకోవాల్సి వస్తోంది.



క్రమంగా పెరుగుతున్న కేసులు

ఇటీవల కురుస్తున్న అధిక వర్షాలతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ అధ్వనంగా మారడంతో జ్వరాలతో పల్లెలు పడకేశాయి. మండల కేంద్రాల్లోని పిహెచ్‌సీలతో పాటు ప్రయివేటు క్లీనిక్‌లు జ్వరపీడితులతో కిటకిటలాడుతున్నాయి. పల్లపు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరి వైరల్ జ్వరాలు వ్యాపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో తాగునీరు కలుషితం కావడంతో డయేరియా, ట్రైఫాయిడ్ జర్వాలు వ్యాప్తి చెందుతున్నట్లు వైద్యులు అభిప్రయ పడుతున్నారు. వైద్య ఆరోగ్యశాఖ నిర్వహిస్తున్న ఇంటింటా సర్వేలు మొక్కుబడిగా సాగుతున్నాయంటున్నారు. ప్రయివేటు ఆసుపత్రులను ఆశ్రయించి వేలకువేలు ఖర్చు చేసుకోవాల్సి వస్తోందని బాధితులు వాపోతున్నారు.

రక్త పరీక్షలకు వేలకువేలు ఖర్చు

నగరాల్లోని ప్రయివేటు రక్తపరీక్షా కేంద్రాలు చిన్న పాటి జ్వరం వచ్చినా సరే వివిధ రకాల రక్తపరీక్షల పేరుతో రోగుల నుండీ వేలకు వేలు గుంజుతున్నాయి. రక్తపరీక్షలకు రుసుములపై ఎలాంటి నియంత్రణ ఉండటం లేదు. జిల్లాలోని ప్రధాన పట్టణాల్లోని రక్తపరీక్షా కేంద్రాలు ఇష్టానుసారం వసూలు చేస్తున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క చిత్తూరు జిల్లాలో 570 రక్త పరీక్షా కేంద్రాలున్నట్లు సమాచారం. అనుమతులున్నవి, రెన్యూవల్ చేసుకున్నవి 140 లోపే ఉన్నట్లు సమాచారం. జిల్లాలోని ఐదు ప్రయివేటు ల్యాబ్‌ల్లో మాత్రమే అనుభవం ఉన్న వారి పర్యవేక్షణలో నివేదికలు ఇస్తున్నారు. పాదాలజిస్టు, మైక్రోబయాలజిస్టు, బయోకెమిస్ట్, రేడియాలజిస్టు ఉంటేనే ల్యాబ్‌లకు అనుమతి ఉంటుంది. వందలాది ప్రయివేటు ల్యాబ్‌లలో కనీస విద్యార్హత లేనివారు సైతం పరీక్షలు చేస్తున్నారు. ఇలాంటి కేంద్రాల్లో ఇచ్చే నివేదికలపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి : శ్రీహరి, డిఎంహెచ్‌ఒ

నిబంధనలు పాటించని ల్యాబ్‌లపై తనిఖీలు చేపడతాం. వివిధ పరీక్షలకు సంబంధించి రుసుముల వివరాలతో బోర్డులు రక్తపరీక్ష కేంద్రాల వద్ద అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలి. జిల్లాలోని ప్రయవేటు ల్యాబ్‌లపై తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రభుత్వ నిబంధనల మేరకు లేకుంటే సీజ్ చేస్తాం.

దీర్ఘకాలిక డిమాండ్లపై...

దద్దరిల్లిన కలెక్టరేట్

ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలి : యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఎఫ్, ఏపీ జిఎల్ఐ లోన్లు, ఫైనల్ పేమెంట్ లకు సంబంధించి రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో చిత్తూరు కలెక్టరేట్ ఎదుట మంగళవారం ధర్నా జరిగింది. యుటిఎఫ్ రాష్ట్ర పిలుపు మేరకు చిత్తూరు, తిరుపతి జిల్లాల నాయకత్వం ఆధ్వర్యంలో కలెక్టరేట్ దద్దరిల్లింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ గత ఎనిమిది నెలలుగా ఉద్యోగ ఉపాధ్యాయులు దాచుకున్న పిఎఫ్, ఎపిజిఎల్ఐలకు సంబంధించిన రుణాలు గానీ, ఫైనల్ పేమెంట్లు గానీ, డిఎ బకాయిలు గానీ ఇంతవరకు జమ కాలేదన్నారు. ప్రభుత్వానికి అనేక దఫాలు విన్నవించినప్పటికీ చలనం లేకపోవడం వల్లనే ధర్నా చేశామన్నారు. రాష్ట్రంలో పిఆర్‌సిని జనవరి నుంచి అమలు చేసినా ఇంతవరకూ సంబంధిత బకాయిలు చెల్లించలేదన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా అన్ని బకాయిలను నెలలోపు తీరుస్తామని గత ఏప్రిల్‌లో తెలియజేసిందని, ఇప్పటివరకూ ఎలాంటి బకాయిలు చెల్లించలేదన్నారు. రాష్ట్ర కార్యదర్శి రఘుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలన్నారు. మధ్యేమార్గంగా జిపిఎస్‌ను తీసుకురావడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. సిపిఎస్ రద్దు కోసం భవిష్యత్‌లో మరిన్ని పోరాటాలు చేస్తామన్నారు. జి.రాధాక్రిష్ణ మాట్లాడుతూ బకాయి మొత్తాలను చెల్లించని పక్షంలో ఈనెల 30న విజయవాడలో ధర్నా చేస్తామని హెచ్చరించారు. చిత్తూరు జిల్లాలో పి.ఎఫ్: 48.02 కోట్లు, ఏపీ జి.ఎల్.ఐ:26.78 కోట్లు, డి.ఏ./ఇ ఎల్:44.78 కోట్లు, హాఫ్ పే లీవ్:13.25 కోట్లు మొత్తానికి 132.83 కోట్లు అరియర్ చెల్లించాలని కోరారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా యుటిఎఫ్ నాయకులు జీవి రమణ, ముత్యాల రెడ్డి, సుధాకర్ రెడ్డి, సోమశేఖర్ నాయుడు, సుధాకర నాయుడు, రెహనా బేగం, సూర్య ప్రకాష్, పి.ఆర్ మునిరత్నం, ప్రసన్న కుమార్, రెడ్డప్ప నాయుడు పాల్గొన్నారు.



ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై పోరాడేది పిడిఎఫ్ ఎమ్మెల్సీలే

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై గళం విప్పేది పిడిఎఫ్ ఎమ్మెల్సీలేనని పిడిఎఫ్ బలపర్చిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో మీగడ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు ప్రక్రియలో రాజకీయ పార్టీలు అడ్డగోలుగా వ్యవహరించాయని విమర్శించారు. తూర్పు రాయలసీమ నియోజకవర్గ పరిధిలో ఈనెల 5వ తేదీ నాటికి 2.66 లక్షల దరఖాస్తులు వస్తే 7వ తేదీ నాటికి 4.18 లక్షల దరఖాస్తులు దాఖలయ్యాయన్నారు. సుమారు 1.50 లక్షల దరఖాస్తులు ఒక్క రోజులోనే వచ్చాయని, అధికార పార్టీ వాలంటీర్ల ద్వారా, ప్రతిపక్ష పార్టీ పెద్ద సంఖ్యలో దరఖాస్తులు ఇచ్చిందన్నారు. ఈ విషయమై ఎన్నికల సంఘానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఫిర్యాదు చేశారన్నారు. రాష్ట్రంలో 60 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, 2.45 లక్షల మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారని, వీరికి ఉద్యోగ భద్రత లేదన్నారు. పంజాబ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్‌లలో సిపిఎస్‌ను రద్దు చేశారని, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలిస్తే సిపిఎస్ రద్దు చేస్తామని ప్రియాంక గాంధీ, గుజరాత్‌లో ఆప్ గెలిస్తే సిపిఎస్ రద్దు చేస్తామని సిఎం కేజ్రీవాల్ ప్రకటించారన్నారు. పాదయాత్ర సమయంలో సిపిఎస్‌ను రద్దు చేస్తామని సిఎం ప్రకటించి మూడేళ్ళు అవుతున్నా జాప్యంపై సిఎం జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వంపై ఉద్యోగ, ఉపాధ్యాయులు అసంతృప్తితో ఉన్నారని, వారు దాచుకున్న పిఎఫ్, ఎపిజిఎల్ఏ డబ్బులను ఇవ్వట్లేదన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు ఎప్పుడూ ఉండేవని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన 6 డిఏలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సి, డిఏ అరియర్స్, విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన డిఏ అరియర్స్ చెల్లించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, ఉద్యోగులు ప్రజలలో భాగమనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. తాను ఎమ్మెల్సీగా గెలిస్తే ఉద్యోగ, ఉపాధ్యాయ, రైతులు, నిరుద్యోగులు, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామన్నారు. శాసనమండలిలో ప్రజా గొంతుక వినిపిస్తామన్నారు. ప్రభుత్వం మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని, జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఎస్సై, గ్రూపు-3, 4 పోస్టులను విడుదల చేయాలన్నారు. అదేవిధంగా ఎపి రెసిడెన్షియల్, గిరిజన పాఠశాలలు, కెజిబివిలలో పనిచేస్తున్న సిఆర్‌టి, పిజిటిల సమస్యలపై చర్చిస్తామని, వారు చేస్తున్న పనికి, ఇస్తున్న వేతనానికి సంబంధం లేదన్నారు. పిఆర్‌సి అమలు చేసి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఓవి వీరారెడ్డి, ఎస్.రవి, సహాధ్యక్షురాలు జి.ఉమా మహేశ్వరి, కోశాధికారి కె.లక్ష్మీనారాయణ, బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.శ్రీనివాసరావు, సిపిఎస్ ఉద్యోగుల జిల్లా కన్వీనర్ షేక్ అబ్దుల్ హై పాల్గొన్నారు.

ప్రెస్‌మీట్‌లో అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి వెల్లడి

'టిబి ముక్త భరత్'కు చేయూత

చిత్తూరుఅర్బన్: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి టీబి ముక్త భారత అభియాన్ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా ఆల్ ఇండియా సర్వీస్ అధికారులు చేయూత అందించారు. జిల్లాలోని ఆల్ ఇండియా సర్వీస్ అధికారులు అయిన జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి, జిల్లా అడిషనల్ ఎస్పీ జగదీష్, జిల్లా అటవీ అధికారి చైతన్య కుమార్ రెడ్డి, కలెక్టర్ ట్రైని మేఘస్వరూప్ లు తమ వంతు సహాయంగా 30 వేల రూపాయలను నిశ్చయ పోషణ యోజన కార్యక్రమం ద్వారా న్యూట్రీషియన్ సపోర్ట్ ఒక్కో పేషెంటుకు 700 రూపాయల చొప్పున 30 వేల రూపాయలు వైద్య అధికారులు డాక్టర్ సుదర్శన్, ఎపిడమాలజిస్ట్ శ్రీవాణి లకు అందజేశారు. ఈ సహాయం ద్వారా వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న వారికి పోషక విలువలు ఉన్న ఆహారం అందించేందుకు ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

'గొలుసు' దొంగ అరెస్టు

చిత్తూరుఅర్బన్: ఈనెల 17వ తేది చిత్తూరు మండలం సిద్దంపల్లి చెందిన మంజుల తన మామిడి తోపులో కలుపు తీస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్రవాహనంలో వచ్చి మంజుల మెడలోని గొలుసును లాక్కొని పారిపోయాడు, ఈ మేరకు చిత్తూరు టుటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసునమోదు చేసుకున్న పోలీసులు నిందితుడి కోసం గాలిస్తుండగా సోమవారం 21వ తేది మధ్యాహ్నం 3 గంటల సమయంలో సిఐ మద్దాచారికి వచ్చిన సమాచారంతో తిరుపతి -పెనుమూరు క్రాస్‌వద్ద ద్విచక్రవాహనంలో అనుమాన స్పదంగా వస్తున్న వాహనాన్ని తనిఖీ చేసి విచారించి గొలుసు దొంగతనాలకు పాల్పన వ్యక్తిగా గుర్తించారు. దేవళ్ళ భానుప్రసాద్ అలియాస్ భాను, వయస్సు 23 సంవత్సరాలు, తండ్రి సిద్దయ్య, డోర్ నెం. 5-9, అత్తిమాకులపల్లి గ్రామం, తాటిమాకులపల్లి పంచాయతి, పెనుమూరు మండలం, ఛిత్తూరు జిల్లా చెందిన వ్యక్తి. చెడువ్యసనాలకు బానిసై బెట్టింగ్ ద్వారా డబ్బులు పోగొట్టుకొని అప్పుల పాలై దొంగతనాలకు పాల్పడుతున్నాడని విచారణలో తేలింది. సదరు ముద్దాయి వద్ద నుండి 40 గ్రాములు గల బంగారు బొందుచైను స్వాధీనం చేసుకున్నారు.

ప్రతి పంచాయతీకి అభివృద్ధి ప్రణాళిక

చిత్తూరుఅర్బన్: ప్రతి గ్రామ పంచాయతీలో అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని ఎపిఎస్ఐఆర్‌డి డైరెక్టర్ మురళి తెలిపారు. మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయం నుండీ జూమ్ కాన్ఫరెన్స్‌ద్వారా తగు సూచనలు చేశారు. రాష్ట్ర స్థాయిలో జెడ్పి సిఇఒలు, డిపిఒ, డీసీ, డిటిఎంఒలకు జిల్లా, రాష్ట్ర స్థాయిలో శిక్షణా కార్యక్రమాలపై జెడ్పి సిఇఒ ప్రభాకర్‌రెడ్డితో చర్చించారు.

ఆరోగ్య నియమాలపై విద్యార్థులకు అవగాహన

చిత్తూరుఅర్బన్: విద్యార్థులకు ఆరోగ్య నియమాలపై ఎస్‌బిసిసి గాంధీరెడ్డి అవగాహన కల్పించారు. మంగళవారం పెనుమూరు మండలం చింతపెంట సచివాలయం ఎంపిపి పాఠశాల ను సందర్శించి విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. బాల్య వివాహాల చట్టంపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతను వివరించారు. ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం నాగమణి, మహిళా పోలీస్ పుష్పలత పాల్గొన్నారు.

సర్వేకు ప్రజలు సహకరించండి : డిఆర్ఒ

చిత్తూరుఅర్బన్: రాష్ట్రంలో సస్టైనబుల్ డెవలప్మెంట్ కోసం జరుగుతున్న సర్వేకి ప్రజలు అందరూ సహకరించి సక్రమంగా జరిగేటట్లు చూడాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్. రాజశేఖర్, జిల్లా పరిషత్ సీఈవో ప్రభాకర్ రెడ్డి లు అన్నారు. మంగళవారం సస్టైనబుల్ డెవలప్మెంట్ సర్వే జరుగుతున్న యాదమరి, చిత్తూరులోని గాయత్రి నగర్ ప్రాంతాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాతత్వ వందన యోజన, అనీమియా, 15 నుంచి 49 వయస్సు లోపల గల గర్భిణీ మహిళలు, ఆసుపత్రులలో ప్రసవం పొందిన మహిళలు, ఇమ్యునైజేషన్, టీబి వ్యాధులకు సంబంధించి జరుగుతున్న ఈ సర్వే ప్రకారం వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వారి వివరాలు సేకరించినట్లయితే వారికి సరైన మందులు ఇచ్చే అవకాశం ఉంటుందని అందువల్ల ఈ సర్వేలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని అన్నారు. అదే విధంగా సర్వే చేసిన వివరాలకు సంబంధించి ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని అన్నారు.

25న చిత్తూరు న్యాయవాదుల సంఘం ఎన్నికలు

చిత్తూరుఅర్బన్: చిత్తూరు న్యాయవాదుల సంఘం ఎన్నికలు ఈనెల 25న ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు చిత్తూరు పాత కోర్టు ప్రాంగణంలోని న్యాయవాదుల సంఘ భవనంలో జరగనున్నాయి. ఎన్నికల అనంతరం అదే రోజు 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగనుంది. అనంతరం ఎన్నికల ఫలితాలను ఎన్నికల అధికారి ఎం ఎస్ యోగానంద్ ప్రకటించనున్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 353 మంది ఓటర్లు తమ ఓట్లను వినియోగించుకోనున్నారు. ఇదివరకే ఈ ఎన్నికలకు సంబంధించి 3 పదవులకు ఏకగ్రీవం అయ్యాయి. ఏకగ్రీవమైన వాటిలో సంయుక్త కార్యదర్శిగా ఏ.లీలా మనోహర్ నాయుడు, సాంస్కతిక కార్యదర్శిగా వి.దేవరాజు నాయుడు, రెండు సీనియర్ కార్యవర్గ సభ్యుల పదవికి సంబంధించి కే.గోమతి, వి.సురేష్ బాబు,లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఎన్నికల్లో మిగిలిన ప్రధాన పదవులకు సంబంధించి ఎన్నికలు ప్రచారం రసవత్తరంగా మారాయి. ఈ ఎన్నికల్లో ప్రధానంగా ఎవరైతే నూతన కోర్టుల భవనాలను త్వరితగతిన పూర్తి చేసి నూతన కోర్టు భవనాల ప్రారంభోత్సవాలకు గట్టి హామీలు ఇస్తారో వారి వైపే ఓటర్లు మొగ్గు చూపనున్నారు.

పోటీలో ఉన్న అభ్యర్థులు వీరే...

చిత్తూరు న్యాయవాదుల సంఘం ఎన్నికలు ఈనెల 25వ తేది జరగనున్నాయి. ఆదే రోజు సాయత్రం ఫలితాలను వెల్లడించనున్నారు. అధ్యక్ష పదవి కోసం రాజేంద్రరెడ్డి, ఉపాధ్యక్ష పదవికి రమేష్, విశ్వనాథ్, గిరిధరన్, ఆనంద, రాజేశ్వరి ప్రధాన కార్యదర్శులుగా అశోక్ ఆనంద్‌యాదవ్, జానకిరామ్‌రెడ్డి, లోకనాథం, సత్యమూర్తి గ్రంథాలయ కార్యదర్శ పదివికి షఫీఉల్లా, వరదరాజులు కోశాధికారి పదవికి దేవేంద్రనాథ్, వెంకటపతినాయుడు, క్రీడా కార్యదర్శి పదవికి సుబ్రమణ్యం , లక్ష్మీకాంత్, జూనియర్ కార్యనిర్వాహక సభ్యులుగా శివయ్య, దయాకర్, బ్రహ్మజి, వెంకటేష్, డిసివి వెంకటరమణ, హరిప్రసాద్‌లు నామినేషన్లు వేశారు.

లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయించండి : కమిషనర్

చిత్తూరుఅర్బన్: నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయించాలని నగర కమిషనర్ డా. జె అరుణ హౌసింగ్ అధికారులు, వార్డు అమినిటీ కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కమిషనర్ నగర పాలక పరిధిలోని అనుప్పల్లి జగనన్న హౌసింగ్ కాలనీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ అధికారులు, వార్డు అమినిటీ కార్యదర్శులతో వార్డుల వారీగా సమీక్షించారు. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నిర్దేశించిన మేర వారాంతపు లక్ష్యాలను పూర్తి చేయడానికి కషి చేయాలన్నారు. లబ్ధిదారులను సమన్వయం చేసుకొని, వారికి అవసరమైన సహకారాన్ని అందిస్తూ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ రమణమూర్తి, హౌసింగ్ ఏఈ శ్రీధర్, వార్డు అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు...

సంక్షేమమే .. మనోధైర్యం..!

- **బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ**
- **రూ.3 కోట్ల పరికరాలు పంపిణీ**

ప్రజాశక్తి - చిత్తూరు ప్రతినిధి

విభిన్న ప్రతిభావంతులుగా పుట్టిన వారికి జిల్లా దివ్యాంగ శాఖ మనోధైర్యంతో ముందుకు తీసుకెళ్తోంది. అలాగే వయోవద్ధులు, హిజ్రాలకు అనేక సంక్షేమం కార్యక్రమాలు చేస్తోంది. చిన్నారులకు అమ్మ ఒడి పథకంతో మొదలు పెట్టి వయోవద్ధులకు పెన్షన్ తో పాటు అనేక రకాలుగా ఆర్థిక సహాయం అందిస్తోంది. విభిన్న ప్రతిభావంతులు ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్య, వసతి దీవెనతో ఆర్థిక సహాయం అందిస్తోంది. అవసరమైన వారికి ల్యాప్ టాపులు, టచ్ ఫోన్స్, హేయరింగ్ ఎయిడ్, బ్రెయిలీ కేన్స్, తదితర పరికరాలు ఇవ్వడంతో పాటుగా మోటారు సైకిళ్లు, ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు,క్రాచ్చేస్, అడల్డ్ స్టిక్స్ ను తదితర అధునాతనమైన పరికరాలను అందిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తోంది.

బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ

వైయస్సార్సీపి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఈ మూడు సంవత్సరాలలో వివిధ కార్యాలయాల్లో విభిన్న ప్రతిభావంతులకు కేటాయించిన బ్యాక్ లాగ్ పోస్టుల ఖాళీలను గుర్తించి అర్హులైన 55 మందిని నియమించారు. టీటీడీ, ఎస్వీ యూనివర్సిటీ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో విభిన్న ప్రతిభావంతులకు బ్యాక్ లాగ్ పోస్టులు 147 ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ జారీ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

హిజ్రాలకు గుర్తింపు కార్డులు

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇప్పటివరకు 108 మంది హిజ్రాలను గుర్తించి వారికి సర్టిఫికెట్స్, గుర్తింపు కార్డ్స్ అందించారు. 18 సంవత్సరాల పైబడిన హిజ్రాల కు నెలకు రూ. 3 వేలు పెన్షన్ వస్తోంది. జగనన్న గహ నిర్మాణ పథకంలో ఇండ్లు మంజూరు చేశారు. తిరుపతిలోనే మహిళా ప్రాంగణంలో 40 మంది హిజ్రాలకు జీపు, కారు మోటారు వాహనాల కు సంబంధించి డ్రైవింగ్ లో శిక్షణ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 2022 - 23 సంవత్సరంలో హిజ్రాల రక్షణ, హక్కుల చట్టం 2019 కింద జిల్లా లోని మూడు రెవెన్యూ డివిజన్లలో స్కిల్ డెవలప్మెంట్, అవగాహన సదస్సులు నిర్వహించారు.

రూ. 3 కోట్ల పరికరాల పంపిణీ

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2021 - 22, 2022 -23 సంవత్సరంలో 2008 మందికి రూ.3 07 కోట్లు తో వివిధ రకాల పరికరాలను అందించారు. అందులో 90 మందికి ట్రై సైకిల్స్, 560 మందికి బ్యాటరీ మోటార్ సైకిల్స్, 80 మందికి వీల్ ఛైర్స్, 600 మందికి హెయిరింగ్ ఎయిడ్, 200 మంది విద్యార్థులకు టచ్ ఫోన్స్, 120 మంది విద్యార్థులకు ల్యాప్ టాపులు, 110 మందికి బ్లైండ్ వాకింగ్ స్టిక్స్, కత్రిమ అవయవాలు, కాలిపర్స్ సమకూర్చారు.

2022 -23 సంవత్సరానికి సంబంధించి జగనన్న విద్య, వసతి దీవెన ద్వారా విభిన్న ప్రతిభావంతులైన 104 మంది విద్యార్థులకు రూ.0.82 కోట్లును తల్లుల బ్యాంక్ ఖాతాలకు జమ చేశారు. 2021 -22 సంవత్సరంలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న నాలుగు బ్యాక్ లాగ్ పోస్టులకు అర్హులైన విభిన్న ప్రతిభావంతులకు జిల్లా కలెక్టర్ ద్వారా నియామకాలు ఇవ్వడం జరిగింది.

.ప్రత్యేక క్యాంపులు : వికలాంగుల శాఖ ఏడి

జిల్లాలో ఏ ఒక్క దివాంగురాలు నిరుత్సాహంతో ఉండకూడదని, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశం, కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఆలింకో సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సరికొత్త పరికరాలు అందజేయడం కోసం, జిల్లాలోని కుప్పం, రామకుప్పం, పలమనేరు, మదనపల్లి, పీలేరు పట్టణాలలో విభిన్న ప్రతిభావంతుల ప్రత్యేక క్యాంప్ లు నిర్వహించి, అంగవైకల్యం కలిగిన వారిని గుర్తించి వారికి ఉపయోగకరమైన పరికరాలు అందజేయుటకు ప్రత్యేక క్యాంపు లు నిర్వహిస్తున్నాం.

మా బాధను ప్రభుత్వం అర్థం చేసుకుంది : నాగభూషణమ్మ, లబ్దిదారు

కొన్ని సంవత్సరాలుగా నాకు చెవులు వినపడక ఎదుటి వారు చెప్పే మాటలు అర్థంకాక చాలా ఇబ్బందులు పడేదాన్ని. స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు అర్జి ద్వారా నాకు చెవులు వినపడలేదని హెయిరింగ్ ఎయిడ్ ఇప్పించాలని మొరపెట్టుకున్నాను. వయోవద్ధుల సంక్షేమ శాఖ ద్వారా హెయిరింగ్ ఎయిడ్ ఇప్పించడం నాకు చాలా సంతోషంగా ఉంది.

టిడిపి ఎస్సీ సెల్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

టిడిపి ఎస్సీ సెల్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ నివాసంలో 21 మంది సభ్యులతో ప్రమాణ స్వీకారం చేశారు. నగర ప్రెసిడెంట్‌గా పల్లాపు నాగరాజు, జనరల్ సెక్రెటరీగా పునబాకం వాలమని, కార్యవర్గ సభ్యులుగా ఆంజనేయులు, సుబ్రహ్మణ్యం, షణ్ముగం, శ్రీనివాసులు, మరియాదాస్, సంధ్య, బుల్లెమ్మ, గాయత్రి, అంజి, సుబ్రమణి, అశోకమ్మ,శాంతి, ధనరాజ్, నాగార్జున, ఉదయ్ కుమార్, నవీన్ కుమార్, బాబురావు, కిరణ్, మునికష్ణ ఉన్నారు. ఈ కార్యక్రమానికి నగర పార్టీ అధ్యక్షులు వట్టికుంట చినబాబు, కుమారమ్మ, వెంకటరత్నం పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థలో...

తొలి కారుణ్య నియామకం వసంతాభాయ్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి జీవకోన సచివాలయంలో ఎడ్యుకేషన్ సెక్రటరీగా పనిచేస్తూ ఏప్రిల్ నెలలో మతి చెందిన మోహన్ నాయక్ స్థానంలోనే కారుణ్య నియామకం కింద ఆయన భార్య వసంతాబాయ్ కి అదే సచివాలయంలో అడ్మిన్ సెక్రటరీగా ప్రభుత్వం నియమించింది. కతజ్ఞతగా తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలిని కలిసి ఆమె ధన్యవాదాలు తెలియజేసారు. రాష్ట్ర సచివాలయ చరిత్రలో కారుణ్య నియామకం క్రింద తిరుపతి సచివాలయంలో ఉద్యోగం పొందడం మొట్టమొదటి వ్యక్తిగా వసంతాభాయ్ నిలిచింది. తనకు కప్పడానికి తీసుకొచ్చిన శాలువను తీసుకొని ఆమెకే కప్పి అభినందనలు తెలియజేసారు కమిషనర్ అనుపమ అంజలి.

నేడు మామిడి రైతు సదస్సు

హార్టికల్చర్ అధికారిణి సాగరిక

ప్రజాశక్తి -బంగారుపాళ్యం : నేడు మామిడి రైతు సదస్సు నిర్వహించనున్నట్లు ఉద్యానవన శాఖ అధికారిణి సాగరిక ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని వ్యవసాయ మార్కెట్‌లో మామిడి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రైతులు పాల్గొని మామిడి పంటపై పాటించాల్సిన పద్ధతుల గురించి తెలుసుకోవాలన్నారు. అదే విధంగా రబీ సీజన్‌లో వరి పంట, పొలంబడిపై అవగాహన కార్యక్రమం చేపడుతున్నట్లు వ్యవసాయాధికారి చిట్టిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ సేంద్రియ యాజమాన్య పద్ధతులపై 23న బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో, 24న వెలుతురు చేను రైతుభరోసా కేంద్రంలో 25న కీరమంద గ్రామంలో, 26న బేటమంద గ్రామంలో శిక్షణ తరగతులు నిర్వహించబడునని తెలిపారు.

జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-సోమల : మండల కేంద్రమైన సదుం జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు కౌశల్ భారత్ పోటీలో జిల్లా స్థాయిలో ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. 8వ తరగతి రెడ్డి ప్రసాద్, 9వ తరగతి మణి, పదవ తరగతి రితిక్ సాయి ఆదివారం చెకుముకి పోటీలలో మండలంలోని నాలుగు పాఠశాలలు ఎంపిక కాగా గురుకుల పాఠశాల కు చెందిన వినయ్, మణి, రితిక్ సాయి జిల్లాస్థాయికి ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు. పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్.జయలక్ష్మికి ఉపాధ్యాయ రత్న అవార్డు

ప్రజాశక్తి -పలమనేరు: ఇటీవల (ఆదివారం) తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌కు చెందిన ఆల్‌ది బెస్ట్ అకాడమీ ఆధ్వర్యంలో సుందరయ్య కళా నిలయంలో రాష్ట్రస్థాయి విశిష్ట ప్రతిభా పురస్కార ప్రదానోత్సవం జరిగింది. పలమనేరు మండలం సాకేపూటలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న ఆర్.జయలక్ష్మి చేస్తున్న సేవలను గుర్తించి అవార్డును అందజేశారు. తెలంగాణ స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ డాక్టర్ జి చంద్రయ్య, తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ ఎస్. నందా చేతుల మీదుగా అవార్డును ప్రదానం చేశారు. ఎంఈవో లీలారాణి, తోటి ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

అనుమానాస్పద వ్యక్తులతో జాగ్రత్త వహించండి

సిఐ నరసింహారెడ్డి

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: అనుమాన వ్యక్తులతో జాగ్రత్త వహించాలని సీఐ నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని సంక్రాంతి పల్లి గ్రామంలో రోడ్డు భద్రత, అనుమాన వ్యక్తులపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామంలోకి నూతనంగా వచ్చిన వ్యక్తులను గుర్తించి, వారి సమాచారాన్ని సేకరించాలన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం ఇచ్చి వారిని నిర్మూలించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ గజేంద్ర, మాజీ సర్పంచ్ జ్యోతి, గ్రామస్తులు మొగిలయ్య, వరదరాజులు, వాలంటీర్లు, సంఘమిత్ర విజయ తదితరులు పాల్గొన్నారు.

ద్రావిడ విశ్వవిద్యాలయంలో ప్రవేశాలు

ప్రజాశక్తి -గుడుపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయంలో 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎం.ఎ కన్నడ, తమిళం కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఎం.ఎ కన్నడ, తమిళం కోర్సుల్లో చేరే విద్యార్థులు ఈ నెల 30వ తేదీలోపు వెబ్‌సైట్ www.dravidianuniversity.ac.inలో సంప్రదించి దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాలకు సంబంధించి 10 శాతం సీట్లను రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని కర్ణాటక, తమిళనాడు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పీజీ ఫైనాన్స్ కోర్సుల్లో భాగంగా పీజీ డిప్లొమా, డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సుల్లో చేరేందుకు అర్హత గల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చునని సూచించారు. మరిన్ని వివరాలకు నెం.8331039620కు (లేదా) వర్శిటీ డీన్ అకడమిక్ అఫైర్స్ కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు.

వడ్డెరలను అన్ని విధాలా ఆదుకోవాలి

కార్పొరేషన్ డైరెక్టర్ మొగిలేశ్వర

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: వడ్డెరులను అన్ని విధాలా ఆదుకోవాలని వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మొగిలేశ్వర అన్నారు. మంగళవారం విజయవాడలో 56 కార్పొరేషన్ల ఛైర్మన్, డైరెక్టర్లకు సమావేశం జరిగింది. వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ గాయత్రి సంతోష్ కలిసిన వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మొగిలేశ్వర మాట్లాడుతూ వడ్డెరులు ఆర్థికంగా వెనకబడి ఉన్నారని వారిని ఆదుకునేందుకు పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని ఆమెకు విన్నవించారు. వడ్డెర సంఘ నాయకులు పాల్గొన్నారు.

సమస్యలపై ఆరా తీసేందుకే..

'మీ ఇంటికి మీ సర్పంచ్'

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: సమస్యలపై ఆరా తీసేందుకే మీ ఇంటికి మీ సర్పంచ్ కార్యక్రమం చేపడుతున్నట్లు సర్పంచ్ దీప్తి శిరీష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మొగిలి వెంకటగిరి పంచాయతీలో మీ ఇంటికి మీ సర్పంచ్ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి శివకుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సర్పంచి దీప్తి శిరీష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి గడపకు ప్రతి ఇంటికి వెళ్లి వారికి అందుతున్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన నవరత్నాలన్నీ ప్రతి ఇంటికి అందుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఉప సర్పంచ్ కుమార్ స్వామి, గ్రామస్తులు ప్రకాష్, గోవింద, వార్డు మెంబర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడానికే 'గడపగడపకు మన ప్రభుత్వం'

డిప్యూటీ సీఎం నారాయణస్వామి

బంగారెడ్డిపల్లెలో ఓ ఇంటి వద్ద మహిళకు కరపత్రాన్ని పంపిణీ చేస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: ప్రజా సమస్యలను ఎక్కడికక్కడ తెలుసుకొని పరిష్కరించుకోవడానికి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఉపయోగ పడుతుందని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. గంగాధర నెల్లూరు మండలం బంగారెడ్డిపల్లె, గుట్ట కింద వెంకటాపురం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా మంగళవారం అధికారులు నాయకులతో కలిసి డిప్యూటీ సీఎం కరపత్రాలు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అప్పటికప్పుడే అధికారుల పిలిపించి ఆ సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని ఆదేశించారు. కొన్ని సమస్యల పట్ల నెలలోపు పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఎంపీడీవో శ్రీదేవి, తహశీల్దార్ ఇన్బనాదన్, బంగారెడ్డిపల్లె సర్పంచ్ నాగవేణి, ఎంపీటీసీ సరస్వతి, మండల వైసిపి నేతలు, విద్యుత్ శాఖ డీఈ జ్ఞానేశ్వర్, విద్యుత్ శాఖ ఏఈ రాజా, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గాయత్రి, తుగుండం పిహెచ్సీ డాక్టర్ ప్రశాంత్, ఉపాధి హామీ ఏపిఓ శ్రీనివాసులు, ఐకెపి ఏపిఎం చిరంజీవి, ఆర్.ఐ. చంద్రశేఖర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు నాగరత్నమ్మ, లావణ్యలు పాల్గొన్నారు.

ప్రతి గడపలోని సమస్యలను పరిష్కరిస్తాం

ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

జంగాలపల్లి గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

ప్రజాశక్తి- యాదమరి: ప్రతి గడపనూ తాను సందర్శించి ప్రతి సమస్యనూ పరిష్కరించేందుకు తన శాయశక్తులా ప్రయత్నిస్తానని ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు తెలిపారు. మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 70 కొత్తపల్లి, పీసీ కండ్రిగ, పిసి కండ్రిక హరిజనవాడ, జంగాలపల్లి, పంచాయతీలోని గ్రామాల్లో పర్యటించారు. ప్రతి గడపనూ సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కండ్రిగ గ్రామానికి దారి సౌకర్యం కల్పించాలని,.. దారికి అడ్డంగా విద్యుత్ స్తంభాలు మార్చాలని గ్రామంలోని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ శాఖ ఏఈ గుర్రప్పను వెంటనే పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో సిమెంట్ రోడ్డు మంజూరు చేయాలని కోరారు. పీసీ కండ్రిక హరిజనవాడ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించే విధంగా ఎమ్మెల్యే జిల్లా స్థాయి అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. పర్యటనలో భూ సమస్యలు వారి దృష్టికి రాగా వెంటనే పరిష్కరించాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా ఇళ్లను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సురేష్, సర్పంచ్ రమేష్ తహశీల్దార్ చిట్టిబాబు, మండల అభివృద్ధి అధికారి శివరాజ్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి : జేసీ

ప్రజాశక్తి -వెదురుకుప్పం : మండలంలో ప్రభుత్వం ఎక్కడైనా మినరల్స్‌కు సంబంధించి లీజు ఇవ్వాలంటే స్థానికుల అభిప్రాయాలు ముఖ్యమని అందుకే ప్రజాభిప్రాయ సేకరణ ప్రధానమని జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. మంగళవారం వెదురుకుప్పం మండలంలోని పెరుమాళ్ళపల్లిలో సర్వే నంబరు 661లో 9.394 హెక్టార్లలో గ్రానైట్ అనుమతి ఇవ్వాలని చెన్నైకి చెందిన వీరమని అనే వ్యక్తి చేసుకొన్న దరఖాస్తుపై ప్రజాభిప్రాయాన్ని వెల్లడించేందుకు పొల్యూషన్ అధికారులు స్థానిక ప్రజలతో జాయింట్ కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురి వద్ద నుంచి ప్రజాబి .ప్రాయం తీసుకొన్నారు. అందరి ప్రజాభిప్రాయం తీసుకొన్న తర్వాత కంపెనీ ప్రతినిధులు మాట్లాడారు. జీవ వైవిధ్యానికి ఎటువంటి అవరోధాలు లేకుండా చూడాలని, అదేవిధంగా రహదారి విషయంలో సమస్యలు లేకుండా స్థానికులకు శిక్షణ ఇచ్చి కావాల్సిన వారికి ఉపాధి కల్పించాలని జాయింట్ కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఈఈ పొల్యూషన్ నరేంద్ర బాబు మాట్లాడుతూ వాతావరణం కలుషితం కాకుండా, ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. క్వారీ చుట్టుపక్కల ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

రీ సర్వే ప్రక్రియను విజయవంతం చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించడం జరుగుతోందని, సిబ్బంది కూడా అన్ని ఏర్పాట్లు చేసుకొని రీ సర్వే కార్యక్రమం ఎటువంటి ఇబ్బందులూ లేకుండా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం జాయింట్ కలెక్టర్ వెదురుకుప్పం మండల పర్యటనలో భాగంగా తహశీల్దార్ కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా విఆర్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్‌తో పాటు తహశీల్దార్ పుల్లారెడ్డి ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్యంపై చర్యలు చేపట్టండి

జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి

ప్రజాశక్తి -యాదమరి: యాదమరి గ్రామపంచాయతీలో పారిశుధ్య చర్యలు చేపట్టండని జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో చేపడుతున్న పారిశుధ్య పనులను ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డిపిఒ లక్ష్మీ మాట్లాడుతూ జగనన్న స్వచ్ఛ సంకల్ప కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలో చేపడుతున్న పారిశుధ్య చర్యలను పరిశీలించామ న్నారు. మండల కేంద్రంలో ప్రజలు వివిధ పనుల కోసం వస్తుంటారని రోడ్డు కిరువైపులా వీధులలో ప్రతిరోజు పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు పడుతున్న కారణంగా మండల కేంద్రంలోని ఇళ్ల మధ్యలో నీళ్లు నిలవకుండా డ్రైనేజీ కాలువను శుభ్రపరచాలన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమీపంలో వారపు సంత ఏర్పాట్లను పరిశీలించారు. సంత ఆవరణంలో నిర్మించిన ఎస్‌డబ్ల్యూ పిసిని డిపిఓ లక్ష్మి పరిశీలించారు. అనంతరం యాదమరి గ్రామ సచివాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. యాదమరి పంచాయతీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలను పంచాయతీ కార్యదర్శి గజేంద్రను అడిగి తెలుసుకున్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లండి

జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్

ప్రజాశక్తి- యాదమరి: మండలంలో చేపడుతున్న సుస్థిరత అభివృద్ధి సర్వేను జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్ మంగళవారం పరిశీలించారు. మండలంలోని కోణాపల్లి గ్రామం, తవణంపల్లి మండలంలోని తవణం పల్లి గ్రామాలను సందర్శించారు. " ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయాల సిబ్బంది పర్యవేక్షణలో జరుగుతన్న (సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు) హౌస్ హోల్డ్ సర్వేను ఇంటింటికీ వెళ్లి పరిశీలించారు. గ్రామాల్లో చేపడుతున్న సర్వే సక్రమంగా జరిగేందుకు తీసుకోవాల్సిన చర్యలు గురించి, సర్వే బృందం తోను, ప్రజలతోను చర్చించి, గ్రామ సచివాలయ సిబ్బంది డీఆర్ఓ ఎన్.రాజశేఖర్, జెడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. డిఆర్ఓ రాజశేఖర్ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల్లో స్థూల నమోదు నిష్పత్తి, మౌలిక సదుపాయాలు తదితరాలపై దృష్టి సారించాలన్నారు". యాదమరి ఎంపీడీఓ ఓ.శివరాజు, తవణంపల్లి ఎంపీడీఓ హరిప్రసాద్ రెడ్డి, మండల, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శెట్టిపల్లి ఎల్లప్ప పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - గుడిపల్లి : మండల తెలుగు దేశం మండల నాయకులు శెట్టిపల్లి ఎల్లప్ప జన్మదిన వేడుకలను ఘనంగా నియోజకవర్గ తెదేపా నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయనకు భారీ కేక్ కట్ చేసి, భారీ గజ మాలలతో అయనను సత్కరించారు. పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం స్థానిక ఆలయంలో అభిషేక కార్యక్రమాలు నిర్వ హించారు. కుప్పం నియోజకవర్గ టిడిపి నాయకులు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

ఎంపీడీవో నాగరాజు

ప్రజాశక్తి-సోమల : జగనన్న లేఔట్లలో నిర్మిస్తున్న ఇళ్లను లబ్ధిదారులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో నాగరాజు లబ్ధిదారులను కోరారు. మంగళవారం మండల కేంద్రమైన సోమల సమీపంలోని జగనన్న లేఔట్లలో నిర్మాణ పనులను ఎంపీపీ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సుధాకర్ కుమార్, దివ్యభారతి, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-సోమల : మండల కేంద్రమైన సదుం జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి దుప్పట్లను పంపిణీ చేశారు. ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న 480 మంది విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన దుప్పట్లను రెండవ విడత పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది రాసెట్టి మధు, దొరబాబు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

గుర్తింపు కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-చౌడేపల్లె : రాష్ట్రంలో రెండవ ప్రముఖ శక్తిక్షేత్రంగా విరాజిల్లుతున్న బోయకొండ గంగమ్మ ఆలయ సిబ్బందికి మంగళవారం ఛైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఆలయ సిబ్బంది విధులకు హాజరయ్యేటప్పుడు ఐడెంటిటీ కార్డును ధరించాలన్నారు. ఆలయ సిబ్బంది సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి చంద్రమౌళి, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

నాడు- నేడు పనులు త్వరగా పూర్తి చేయండి

ప్రజాశక్తి - పెద్దపంజాణి: మండలంలో జరుగుతున్న నాడు -నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఎంపీపీ ఎస్.రెడ్డప్ప ఆదేశించారు. మంగళవారం రాయలపేట గ్రామంలో నాడు -నేడు పనులు ఎంపీపీ రెడ్డప్ప పరిశీలించారు. అనంతరం పెద్దకాప్పల్లి సచివాలయంలో సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేసి ఎవరూ లేకపోవడంతో, సమయ పాలన పాటించాలని సచివాలయం సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో భాస్కర్‌కు సూచించారు. అలాగే ప్రజా సమస్యల పట్ల వచ్చిన ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి- కార్వేటినగరం: బంగారమ్మ జాతరను పురస్కరించుకుని మొదటి మంగళ వారం కావడంతో ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అమ్మ వారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ అధ్యక్షుడు ప్రసాద్ తీర్థ ప్రసాదాలను పంచి పెట్టారు. ఉపాధ్యాక్షుడు రంగనాథ మొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, భక్తులు పలువురు పాల్గొన్నారు.

భారీగా అక్రమ మద్యం స్వాధీనం

పోలీసుల అదుపులో ఏడుగురు ముద్దాయిలు

ప్రజాశక్తి -గంగవరం: కర్ణాటక నుండి చిత్తూరుకు మద్యం తరలిస్తున్నారనే సమాచారం మేరకు మంగళవారం బెంగళూరు -చెన్నై రహదారిలోని చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా చిత్తూరుకు చెందిన ఉన్నికృష్ణన్ పార్సెల్ సర్వీస్ వాహనంలో 2000 ప్యాకెట్లతో పాటు రూ.10 లక్షల విలువజేసే మద్యం తరలిస్తూ పట్టుబడినట్లు ఎస్ఐ సుధాకర్ రెడ్డి తెలియజేశారు. అతనికి సహకరించిన ఏడుగురు ముద్దాయిలను అదుపులోకి తీసుకొని మద్యంతో పాటు ఒక ద్విచక్ర వాహనం ఒక మారుతి కారు, పార్సల్ వాహనాన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టు తరలించినట్లు తెలియజేశారు.

అక్రమ మద్యం స్వాధీనం - ఒకరు అరెస్ట్

బంగారుపాల్యం: అక్రమ మద్యం స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్ట్ చేసినట్టు ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కీరవాండ గ్రామంలో గ్రామానికి చెందిన నాగరాజ్ కుమారుడు రవి కర్ణాటక మద్యాన్ని గ్రామంలో విక్రయిస్తుండగా అదుపులో తీసుకుని విచారించారు. కర్ణాటకలో తక్కువ ధరకు కొనుగోలు చేసి ఆంధ్రాలో అధిక రేట్లకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్టు నేరం అంగీకరించారు. కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. మద్యం విలువ రూ.2వేలు ఉంటుందన్నారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ గజేంద్ర, కానిస్టేబుల్ పాల్గొన్నారు

2400 లీటర్ల నాటుసారా ఊట ధ్వంసం

20 లీటర్ల నాటుసారా స్వాధీనం

ప్రజాశక్తి-సోమల : సదుం మండలంలోని చీకల చేను, పెద్దిరెడ్డి బావి ప్రాంతాలలో పోలీసుల విస్తృత గాలింపు చర్యలు చేపట్టగా 2400 లీటర్ల నాటు సారా ఊటను గుర్తించి అక్కడే ఉన్న 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ మారుతీ తెలిపారు. అటవీ ప్రాంతంలో నాటు సారా తయారీ కోసం డ్రమ్ములు, పాత్రలలో సిద్ధంగా ఉంచిన సారా ఊటను నేలపాలు చేసి సామగ్రిని అక్కడే ధ్వంసం చేయడం జరిగిందన్నారు. అమ్మకానికి సిద్ధంగా ఉన్న 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. దాడులలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నాటు సారా స్వాధీనం- ఇద్దరు అరెస్ట్!

ప్రజాశక్తి-రామకుప్పం: అటవీ సరిహద్దు ప్రాంతాలలో నాటు సారా అక్రమ రవాణా చేస్తున్న వారిని పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం కుప్పం రూరల్ సిఐ రియాజ్ అహ్మద్ ఆదేశాల మేరకు రామకుప్పం ఎస్ఐ మహేశ్వర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి నాటు సారా అక్రమ రవాణా చేస్తున్న చేలిమిచెను తాండాకు చెందిన తిప్పరాజు నాయక్‌ను అరెస్ట్ చేసి 30 లీటర్ల నాటు సారాను పట్టుకున్నారు. అదే విధంగా నారాయణపురం తాండాకు చెందిన కుమార్ నాయక్‌ను అరెస్ట్ చేసి 30 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి 60 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని ఆ ఇద్దరినీ రిమాండ్‌కు తరలించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎస్ఐ హెచ్చరించారు.

ఎంఈవో మోహన్‌రెడ్డి ఆకస్మిక మృతి



ప్రజాశక్తి- రామకుప్పం: రామకుప్పం మండల విద్యాశాఖ అధికారి మోహన్ రెడ్డి ఆకస్మికంగా మృతి చెందారు. సోమవారం రాత్రి గుండెపోటు రావడంతో ఆయన మృతి చెందినట్లు ఉపాధ్యాయ ఉద్యోగులు తెలిపారు. మంగళవారం తిరుపతి జిల్లా చంద్రగిరిలో పార్థివదేహం ఉంచి దహన క్రియలు నిర్వహిస్తారన్నారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రీన్ వ్యాలీ పబ్లిక్ స్కూల్లో విద్యార్థిని, విద్యార్థులు ఆయన చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ బడుల్లో మంచి విద్యాబోధన ఉండాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరిని చైతన్య పరిచారన్నారు. అటువంటి విద్యాశాఖ అధికారిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు.

తల్లీబిడ్డ మృతిపై అడిషనల్ డిఎంహెచ్ఓ విచారణ

ప్రజాశక్తి- రామకుప్పం: మండల పరిధిలోని రాజుపేట పంచాయతీ.. యానాది కాలనీలో ఆదివారం రాత్రి లక్ష్మణ్ భార్య కృష్ణవేణి కవల పిల్లలకు జన్మనిచ్చి మృతి చెందిన సంఘటన మండలంలో కలకలం రేపింది. మంగళవారం చిత్తూరు జిల్లా అడిషనల్ డిప్యూటీ ఆరోగ్య వైద్యాధికారి హరినాథ్ రెడ్డి విచారణ చేపట్టారు. మొదట యానాదికాలనీలో మృతురాలి ఇంటి వద్ద విచారణ చేపట్టిన అనంతరం రామకుప్పం ప్రాథమిక ఆసుపత్రిలో ఆశా వర్కర్, ఏఎన్ఎంలను విచారించారు. మృతికి గల లోపాలు రక్తహీనత, గర్భం దాల్చినప్పటి నుంచి ఆరోగ్య పరీక్షలు చేసుకోకపోవడం, పలు సూచనలు, సలహాలు వంటివి అవగాహన లేకపోవడం వల్ల మృతి చెందినట్లు తెలిపారు. అనంతరం దళిత సంఘాలు మృతురాలి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆరోగ్యసిబ్బందిని ఆదేశించారు. వైద్యసిబ్బంది, దళిత నేతలు, మృతురాలి బంధువులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలుర వసతి భవనం పరిశీలన

ప్రజాశక్తి -పలమనేరు: టిఎన్ఎస్ఎఫ్ తలపెట్టిన సంక్షేమ హాస్టల్లో పోరుబాట కార్యక్రమంలో భాగంగా పలమనేరు పట్టణంలోని స్థానిక వెనుకబడిన తరగతులకు సంబంధించిన ఎస్సీ హాస్టల్‌ను టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్టల్లో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని క్షేత్రస్థాయిలో హాస్టల్ సమస్యలను పరీక్షిస్తామని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు హామీ ఇచ్చారు. చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు వి.త్యాగరాజు, పలమనేరు నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు యస్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
E.P. No.52 of 2022
Arb. No.448 of 2020

Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Chittoor, rep. by its Authorised signatory and G.P.A. Holder B. Prakash. **...Decree Holder**
And
1. T. Rajesh
2. V. Sathya Prakash. **...Judgment Debtors**

NOTICE TO J.Dr No.1

To
T. Rajesh, S/o. Thangaraju, D. No.2-35, No.196, Thimmaiah Palle Village H/W, Ramapuram Post, Gudipala Mandal, Chittoor District – 517403.

Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount and the above E.P.is posted for your appearance before this Hon'ble Court on 21-12-2022 at 10.30 a.m. either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte.

Hearing Date: 21-12-2022
Time: 10:30AM.
//By Order of the Court//
K.C.Kishore Kumar, B.Com.,LL.B.,
Advocate for Petitioner/Petitioner

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
E.P. No. 9 of 2020
Arb. No.851 of 2016

Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Chittoor, rep. byits Authorised signatoryand G.P.A. Holder B. Prakash. **...Decree Holder**
And
1. K.Bujji
2. K. Suresh. **...Judgment Debtors**

NOTICE TO J.Drs No.1 & 2

To
K. Suresh, S/o. Subramanyam Achari, D.No.1, D.K. Marripalli Village, Devalampeta Post, S.R. Puram Mandal, Chittoor District.

Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount and the above E.P.is posted for your appearance before this Hon'ble Court on 01-12-2022 at 10.30 a.m. either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte.

Hearing Date: 01-12-2022
Time: 10:30AM.
//By Order of the Court//
K.C.Kishore Kumar, B.Com.,LL.B.,
Advocate for Petitioner/Petitioner

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
Execution Petition No. 117/2021
T.R. Arb. No. 716 /2020

Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Chittoor, rep. by its Authorised signatory and G.P.A. Holder B. Prakash. **...Decree Holder**
And
1. K. Adharsh
2. E.GANESH. **...Judgment Debtors**

NOTICE TO J.Dr No.2

To
E. Ganesh, S/o. Subbaiah, D.No.5-241, Kuchimpalli A A W, Jangalapalli, Iruvaram Post, Chittoor – 517128.

Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount and the above E.P.is posted for your appearance before this Hon'ble Court on 05-12-2022 at 10.30 a.m. either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte.

Hearing Date: 05-12-2022.
Time: 10:30AM.
//By Order of the Court//
K.C.Kishore Kumar, B.Com.,LL.B.,
Advocate for Petitioner/Petitioner

IN THE COURT OF THE VIII ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
E.P. No. 30 of 2020
Arb. No. 46 of 2018

Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Chittoor, rep. by its Authorised signatory and G.P.A. Holder B. Prakash. **...Decree Holder**
And
1. M. Abdul Mazeed
2. Shukrulla. **...Judgment Debtors**

NOTICE TO J.Drs No.1 & 2

To
M. Abdul Mazeed, S/o. Mohiddin Saheb, D. No. 14-598/A, M.G.R. Street, Kattukaluva Street, Chittoor.
Shukrulla, S/o. Abdul Sattar, D. No. 14-598/A, M.G.R. Street, Kattukaluva Street, Chittoor.

Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount and the above E.P.is posted for your appearance before this Hon'ble Court on 15-12-2022 at 10.30 a.m. either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte.

Hearing Date: 15-12-2022
Time: 10:30AM.
//By Order of the Court//
K.C.Kishore Kumar, B.Com.,LL.B.,
Advocate for Petitioner/Petitioner

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE :CHITTOOR
O.S. No. 182 of 2022

Between
G.Chandrasekar ...Plaintiffs
And
M.C.Praveen ...Defendant

SUMMONS TO DEFENDANT

To
M.C.PRAVAEEN
S/o Late M.Chandrasekar Chetty
Residing at D.No.1-34, Bazar Street, Penumur Village, Post & Mandal, Chittoor District
Sir/Madam

Please take summons that the above named plaintiff filed the above suit for recovery of amount due under the suit promissory note as against you.The above matter is posted to **19-12-2022.** Please be present either in person or through an Advocate on the said date about 10-30 a.m before the said court and to raise objection if any, failing which the matter will be decided exparte in your absence.

SRI. P.ASHOK ANAND
Advocate for plaintiff
Place : Chittoor, Date : 21-11-2022

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS::GUNTUR
(Application for reference of a Dispute to Arbitration)
DISPUTE.No.13/2022

Between:
M/s Chalapathi Chit Fund (P) Ltd., Guntur Rep by its Manager/Foreman ...Disputant
Vs
Ramadurgam Bharathi and 5 Others ...Opponents

To,
Opp-2 Mr.Sarvani Mahaboob Khan
S/o Modhin Khan, A/a.54 Yrs, Emp.No. 1147543, School Assistant(Urdu), PVC Govt High School, Vayalpad, Chittoor Dist.

Please take notice that the above Dispute is Filed against Opponent No.2 of you and 5 others for Recovery of Claim Amount and the same is posted on 13-12-2022 for the Appearance of you Before the Hon'ble Deputy Registrar of chits, Guntur at 2-00pm. If you fail on that day the matter will be heard and decided ex-party basis on the material available.

(By the order of The Deputy Registrar of Chits)

M/s.Chalapathi Chit Fund (P) Ltd., Guntur
Rep by its Branch Manager.

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
E.P. No.118 of 2021
Arb. No.718 of 2020

Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Chittoor, rep. by its Authorised signatory and G.P.A. Holder B. Prakash. **...Decree Holder**
And
1. C. Vasu Deva Reddy
2. C. Eswar Reddy. **...Judgment Debtors**

NOTICE TO J.Dr No. 2

To
C. Eswar Reddy, S/o. Rudra Reddy, Singaraya Kandriga Village, Veeraga Nellore Post, G.D. Nellore Mandal, Chittoor District – 517125.

Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount and the above E.P.is posted for your appearance before this Hon'ble Court on 06-12-2022 at 10.30 a.m. either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte.

Hearing Date: 06-12-2022
Time: 10:30AM.
//By Order of the Court//
K.C.Kishore Kumar, B.Com.,LL.B.,
Advocate for Petitioner/Petitioner

IN THE COURT OF THE VIII ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
E.P. No.43 of 2022
Arb. No.25 of 2020

Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Chittoor, rep. by its Authorised signatory and G.P.A. Holder B. Prakash. **...Decree Holder**
And
1. M. Mahesh
2. A. Balaji. **...Judgment Debtors**

NOTICE TO J.Dr No. 2

To
Balaji, S/o. Dhanamjaya Achari, D. No.1-25, Eguvakandriga Village, Diguvamasapalle Post, Chittoor Mandal and District – 517419.

Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount and the above E.P.is posted for your appearance before this Hon'ble Court on 06-12-2022 at 10.30 a.m. either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte.

Hearing Date: 06-12-2022
Time: 10:30AM.
//By Order of the Court//
K.C.Kishore Kumar, B.Com.,LL.B.,
Advocate for Petitioner/Petitioner

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
E.P. No.45 of 2022
Arb. No.218 of 2015

Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Chittoor, rep. by its Authorised signatory and G.P.A. Holder B. Prakash. **...Decree Holder**
And
1. S. Gouseya
2. S. Althaf Hussain. **...Judgment Debtors**

NOTICE TO J.Dr No. 2

To
S. Althaf Hussain, S/o. Abdul Khadar, D. No.15-1517, Lalu Garden, Chittoor – 517001.

Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount and the above E.P.is posted for your appearance before this Hon'ble Court on 08-12-2022 at 10.30 a.m. either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte.

Hearing Date: 08-12-2022
Time: 10:30AM.
//By Order of the Court//
K.C.Kishore Kumar, B.Com.,LL.B.,
Advocate for Petitioner/Petitioner

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
E.P. No.24 of 2021
Arb. No.26 of 2020

Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Chittoor, rep. by its Authorised signatory and G.P.A. Holder B. Prakash. **...Decree Holder**
And
1. K. Ramakrishna Reddy
2. K. Subramanyam Reddy. **...Judgment Debtors**

NOTICE TO J.Dr No.1

To
K. Ramakrishna Reddy, S/o. Janardhan Reddy, D. No.1-22, Kamachennaypalli Village, Kambala Cheruvu Post, Penumur Mandal, Chittoor District – 517126.

Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount and the above E.P.is posted for your appearance before this Hon'ble Court on 06-12-2022 at 10.30 a.m. either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte.

Hearing Date: 06-12-2022
Time: 10:30AM.
//By Order of the Court//
K.C.Kishore Kumar, B.Com.,LL.B.,
Advocate for Petitioner/Petitioner

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT JUDGE, CHITTOOR
E.P. No.23 of 2021
Arb. No.494 of 2019

Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Chittoor, rep. by its Authorised signatory and G.P.A. Holder B. Prakash. **...Decree Holder**
And
1. A. Lalitha
2. R. Parthasarathy. **...Judgment Debtors**

NOTICE TO J.Dr No. 2

To
R. Parthasarathy, S/o. Govinda Reddy, D.No.4-308/7, Votticheruvu, Greamspet, Chittoor – 517002.

Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount and the above E.P.is posted for your appearance before this Hon'ble Court on 06-12-2022 at 10.30 a.m. either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte.

Hearing Date: 06-12-2022
Time: 10:30AM.
//By Order of the Court//
K.C.Kishore Kumar, B.Com.,LL.B.,
Advocate for Petitioner/Petitioner